# ఆత్మ సంపర్కాలు

సూర్యం



‘అమ్మ దగ్గర్నుంచి కబురేమైనా వచ్చిందోయ్?’ లోపలకు వస్తూనే ప్రశ్నించాడు సూర్యనారాయణ.

‘కబురేమిటండీ! మీ తమ్ముడుగారు టెలిగ్రామిచ్చారు.’ అంటూ కమల భర్త చేతిలో కాగితముంచింది.

‘మదర్ సీరియస్. స్టార్ట్ యిమ్మీడియేట్లీ!’—చందు—అని మూడే మూడు మాటల టెలిగ్రాం చదువుకుని దానిపై పోస్టలు ముద్ర చూశాడు సూర్యనారాయణ. నిన్నటి తేదీ ముద్ర కనుపించింది. ఆఫీసు అడ్రసుకు చేశాడు.

‘ఎవరిచ్చారిది?’ ఆక్రోశిస్తూ ప్రశ్నించాడు.

‘మీరిచ్చిన సెలవు కాగితం ప్యూనుకిచ్చి పంపాను. యిప్పుడే అతను, ఇది మీకు రాత్రి వచ్చిందట పట్టుకవచ్చి యిచ్చాడు.’

‘రాస్కెల్స్! రాత్రనగా వచ్చిన టెలిగ్రాం యిప్పుడా యిచ్చేది? తొందరగా కండువా అందుకో ఆఫీసుకు వెళ్ళివస్తాను.’

ఆఫీసులో అడుగిడుతూనే ‘ఎవరయ్యా నైట్ వాచ్‌మనూ?’ అరిచాడు.

సెలవు పెట్టాడు—ఆఫీసుకు రాడు—యివాళన్నా సర్దాగా గడుపుదామని ఒకరి స్థానాల్లో వొకరు కూచుని కబుర్లు చెప్పుకుంటూ, ‘టీ’లు ఆర్డర్లపైన ఆర్డర్లిచ్చుకుంటూ—కూనిరాగాలతో కాలక్షేపం చేస్తున్న గుమాస్తా బృందం ఒక్కసారిగ ‘పి.ఏ.గా రొచ్చాగ్రోయ్’ అనీ ‘యీ అగ్గిపెట్టె దాయరో’ అనీ ఒకడు, రైటింగ్ పాడ్‌ల క్రిందకు చేతిలోని శృంగారం మొదలుగాగల వివిధ వార, పక్ష, మాస పత్రికలు నెట్టూ మరికొందరూ, ఆయా భంగిమలు మొత్తం పదునెనిమిది రకాలనూ ఉపసంహరించుకొని, ఎక్కడి వాళ్ళక్కడ సర్దుకునేలోగా—

‘ఎవరయ్యా! వాచ్‌మనూ!’ అంటూ రెండోసారి గుర్రుమన్నాడు సూర్యనారాయణ.

‘సార్! రామయ్య, అహ నర్సయ్య... అబ్బే నిన్న శుక్రవారం కదూ గోవిందులు సార్’ అన్నాడు ‘నేను ధైర్యం గలవాణ్ణి’ అని భావించుకుంటున్న ఒక అప్పర్ తరహా క్లర్కు.

‘పిలిపించు ముందు.’

‘వాళ్ళిల్లు నాకు తెలీదే! ఎలా పిలవను సార్?’

‘మిమ్మల్నెవడు పిలవమన్నాడండీ! ప్యూన్ను పంపవయ్యా!’ ముందు ‘అండీ’తో మొదలిడి, ‘అయ్యా’తో ముగించడంలో గట్టి పాండిత్యం వుంది సూర్యనారాయణకు.

వాచ్‌మన్ వచ్చేలోగా ఒక్కరొక్కరే ‘ఏమిటి సార్? ఎందుకు సార్? ఏమన్నా సార్...పోయిందా?’ అంటూ యివాగల్లా మూగారు చుట్టూతా ఎక్కడలేని ధైర్యంతో!!

‘అది కాదు! చూడండయ్యా! రాత్రనగా టెలిగ్రామొస్తే యిప్పుడటయ్యా నాకు పంపేది? రాత్రికి రాత్రి వచ్చి యివ్వద్దూ. మామూలు కార్డుముక్క పంపినట్టు పంపాడు.’

‘ఏమనొచ్చిందనీ’ అడుగుదామనుకుంటూనే ‘అడగాలా వద్దా?’ ‘ఆయన ప్రస్తుతపు మూడ్ ఏమిటీ?’ అని ఆలోచించుకుంటూ ‘యిక లాభం లేదు. అడిగితే గయ్యిమంటం ఖాయం,’ అని నిశ్చయించుకునేలోగానే—సూర్యనారాయణే టెలిగ్రాం పై ముద్ర చూపుతున్న సమయంలో ‘అందులో యేముందో చూడు’ అన్నట్టు ఆ ముద్ర చూస్తున్నవాడి శరీరంలో అందిన చోటల్లా అందరూ గిల్లటం మొదలుపెట్టారు.

అతడప్పుడే అందులోని వార్తను చేరేశాడు అందరికీ.

‘అమ్మయ్య, సెలవు పెట్టి వస్తే వచ్చాడు మళ్లీ పంపచ్చు’ అన్నట్టు ఒకళ్ల తర్వాత ఒకళ్లు—

‘మీ మదర్ రాజమండ్రిలో కదు సార్ వున్నదీ?’ అనీ,

‘రాజమండ్రి ట్రైను పొద్దున్న పదింటికే వెళ్ళొంటుంది సార్!’ అని మరొకడూ అనేంతలో—

‘హైదరాబాదునుండి రాజమండ్రి ఎక్స్‌ప్రెస్సు ఎక్జాక్టుగా పన్నెండున్నరకు స్టాండులో బయలుదేరుతుంది సార్, యిక్కడ్నుంచి సరిగా సిక్సవర్స్ జర్నీ—ఎక్కడా ఆగదు. సరిగ్గా అయిదున్నరకల్లా చేరుస్తు’ ట్రైను వెళ్లొంటుందన్నవాడికాలు వచ్చడయేట్టు తొక్కుతూ, అక్కడే గల మరో అధమ తరహా మనిషి ‘ఈయన ఎక్కడ ప్రోగ్రాం కాన్సలు చేసుకుంటాడో’ నని కంగారుపడుతూ అన్నాడు.

ఇంతలో సదరు గోవిందులు పేరు గల వాచ్‌మను గుండెల్లో పడ్డ రాయిని సరిచేసుకుంటూ, ఎదురుగా ఆపద్ రక్షణ కోసం అందరూ కలిసి యేర్పాటు చేసి కొన్న ఏ డు కొం డ ల వాడి వైపుకు చూస్తూ—

‘నమస్తే సార్! పిలిచారు...’అన్నాడు.

‘ఏమయ్యా, నీకసలు దేవుడు బుద్ధిచ్చాడా?’

‘నీకు బుద్ధుందా?’ అని డైరెక్టుగా అడక్క ఏడెందుకు మధ్యలో? అని ‘సిబ్బంది’ ఆలోచిస్తున్నంతలోనే—

‘రాత్రనగా వచ్చిన టెలిగ్రాం అప్పుడే యెందుకు తెచ్చివ్వలేదు? ఎంతో అర్జంటయితేనే గదూ యిచ్చేది?’ టెలిగ్రాఫ్ శాఖపై గల కొండంత నమ్మకాన్ని గుమ్మరిస్తూ దబాయించాడు.

‘అసలు రాత్రి నువ్వు ఆఫీసులో వున్నావా? లేకపోతే......స మా ధా నం చెప్పవేం?’

‘ఏది సార్ మీరాగందే!’ అని నాలుక చివరివరకూ వచ్చి రావడంతోనే—‘ఏయ్! నీ యెదురుగా వున్నది ‘పి. ఏ.’ గారు. నీ జీతం కోస్తారు. జాగర్త’ అన్న ఆలోచన ఆ మాటను ‘నో లోపలకు’ అని వెనక్కి నెట్టేసింది. చివరకు వుత్తినే నాలుక చప్పరించడం మిగిలింది.

‘జవాబు చెప్పవేం?’ అని గుడ్లురిమే సరికి—

‘పాపం పేరా వైస్ రిమార్క్సు)...... మొత్తం మూడిట్లకూ సమాధానం ఆలోచిస్తున్నాడూ కాబోలు’ అని యిందాకటి ధైర్యం గల అప్పర్ తరహా మనిషి తన లోని భావాన్ని పైకి అనేదామని అనుకుంటుండగనే ‘పీఏ’ గారి గుడ్లు మళ్ళీమళ్ళీ వురమడంతో ఆ పిడుగు తను భరించలేనని—ఆ ప్రయత్నం విరమించేసుకున్నాడు.

‘లేదు సార్! ఇంగ్లీషు నా కర్థం కాలేదు సార్!’ అని మాత్రం చాక్‌లెట్స్ తింటం పూర్తి చేసిన పిల్లవాడిలా—సమాధానం యిచ్చాడు వాచ్‌మన్.

‘ఇదుగో, మిస్టర్ చంద్రమౌళీ ఇతనికి వెంటనే చార్జిషీటివ్వండి.’

‘ఏదోలెండి సార్......’ అని నీళ్ళు నములుతున్నంతలో—

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.
M: CHANDRAS (E)
Box No· 1271. Delhi-6.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు-బలపుష్టికి
అశోకా
స్త్రీల ఆరోగ్యానికి
బాలపాల
బిడ్డల టానిక్కు
రక్తశోధక
రక్తశుద్ధికి
చ్యవనప్రాశ
దగ్గుకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్. మదరాసు-17.

ఉచితం! ఉచితం!!
తెల్ల మచ్చలు
మా ఔషధముతో ఏ రకం మచ్చల రంగుగాని యెఱుపు నుండి 3 దినములలో మారి, అటుపైన పూర్తిగా మామూలు చర్మం రంగుకు మారిపోవును. ప్రచారంకొరకు ఒక సీసా మందు ఉచితంగా యిస్తున్నాము. వెంటనే వ్రాయండి: 25
SATYADEO CHIKITSHA KENDRA
Imadpur P. O. KHODAGANJ
(Attasarai) (PATNA)

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదురుగా, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.
Asian

# అస్థిపంపకాలు

'సాయంత్రం నాల్గింటికల్లా పైపు చేయించివ్వండి. వెంటనే 'పుటప్' చేయ్' అంటంతోనే...

'గోవిందా! అయితే ఈ రోజు ఇక్కడే తగ్గలడతాడన్నమాట!' అనుకుని కుక్కిన పేనల్లే మాట్లాడకుండా ప్రక్కకు పోయి డా 'మిష్టరు' సిరాబుడ్డిని వెదుక్కుంటూ. ఆ వాచ్‌మాన్‌కు చార్జిషీటిచ్చి, అతని 'ఎక్స్‌ప్లనేషన్' తీసుకుని తిరిగి 'వార్నింగిచ్చి' బ్యాంకులో డబ్బు తెప్పించటానికి బ్యాంకువాళ్ళు 'స్ట్రయికు' చేస్తున్నందున గుమాస్తాలే భక్తితో 'అప్పు'గా అంటూ ఇచ్చిన పైకం పుచ్చుకుని రోజుగంటె అర్ధ గంట ముందు— అంటే అయిదున్నరకు—'ఈపాటికి రాజమండ్రి చేరేవాడు' అని అక్కడి జనావళి తలపోస్తున్న వేళకు—ఆఫీసు గేటు దాటి బయటకు వచ్చాడు సూర్యనారాయణ.

బయటకు వచ్చిన సూర్యనారాయణ ఆలోచిస్తూ నడవసాగాడు. ఇప్పు డతనికి టెలిగ్రాంలోని మాటల అర్థం స్ఫురించింది. 'మదర్ సీరియస్సు' అంటే అమ్మకు సీరియస్సుగా వుంది. 'నిజంగానా?' ఇందులో అబద్ధం ఏమీ లేదూ? తన మదర్‌కే! సీరియస్సే! అహఁ నిజమయ్యుండక పోవచ్చు. మరి టెలిగ్రాం యిచ్చిం దెవరూ? హో! చంద్రంగాడా? బ్లడీ రోగ్ అబద్ధం యిచ్చుంటాడు. వాడి ప్లాను నాకు తెలియదూ. రెండవ ఆయుధంగా 'టెలిగ్రాం'ను ప్రయోగించాడు.

అవునూ...పదిరోజుల క్రితం 'అమ్మకు ఒంట్లో బాగోలేదు. 'నీ మీద బెంగగా వుండిందట. నిన్ను చూడాల్నంటోంది. రేపు శుక్రవారంనాడు ఉదయం రైలుకు పంపుతున్నాను. సాయంత్రానికి అక్కడికి చేరుతుంది. స్టేషనుకు వచ్చి 'రిసీవ్' చేసుకోవలసిందీ' అని వ్రాశాడు.

దానికి తను వాడి 'ప్లాను'కు విరుగుడుగా— 'అమ్మకు శరీరం కులాసా లేదంటున్నావ్, రైళ్ళు, బస్సులు ఏవీ వేళకు వచ్చి చావడంలేదు. ప్రస్తుతం ఆవిడ ఒక్కర్తీ ప్రయాణం చేయలేదు. కాబట్టి నేనే వీలు చూచుకుని వచ్చి వెళ్తాను. పంప నవసరం లేదు' అని తిరిగి కనీసం టెలిగ్రాం యిచ్చేందుకయినా వ్యవధి నివ్వకుండా, సరిగ్గా ఆ ఫలానా శుక్రవారం ప్రొద్దుటకు అందేటట్లుగా వుత్తరం వ్రాశాడు. మరిప్పుడీ టెలిగ్రాం ఎందుకు యిచ్చినట్టూ? ...

అర్థమయింది... !!!

సూర్యనారాయణ ఆలోచనలు, గతాన్ని నెమరువేసుకుంటూ, గత సంఘటనలకు, ప్రస్తుత టెలిగ్రాంకు అన్వయించుకుంటూ యిష్టం వచ్చినట్లు వడవ సాగాయి.

సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం ... అప్పటికి చంద్రానికి పెళ్ళయి రెండు సంవత్సరాలు, ఇద్దరు పిల్లలు. ఆడపిల్లలు అందునా. ఆస్తి పంపకాలుకు తండ్రిని ఒత్తిడి చేయడం సాగించాడు. వాడు విడిగా వుంటే తనెందుకు కాదనాల్నని సూర్యనారాయణా తనూ మరో వైపుండి గుంజాడు. తాడు మధ్యకు టుపుక్కున తెగింది. తెగిన తాటిని మెలవేసి తిరిగి పురులు కలుపునా మనుకున్నాడు కాని అవి అతుక్కోనందున అమలు పరచక తప్పలేదు తండ్రికి.

యిద్దరు కుమారులూ దయా దాక్షిణ్యంగా తల్లిదండ్రులిద్దరినీ సంవత్సరంలో మొదటి ఆరునెలలు చంద్రం పోషించేట్టు, తక్కిన ఆరునెలలు సూర్యనారాయణ పోషించేట్టు 'పంపకాలు' చేసుకున్నారు.

కాని సూర్యనారాయణకు తానుముందు అంగీకరించినా జూన్ నెలాఖరుకల్లా 'ఈ ఒప్పందాలలో యేదో అన్యాయం జరిగిందీ' అని మనసు ఆక్రోశించటం మొదలయ్యేది.

అందుకు అతనికి కనుపించే పెద్ద కారణం — జనవరినెల మొదట్లోనే 'అమ్మా! చెల్లాయికి నిన్ను చూడాలన్నని వుందట. రమ్మని వుత్తరం వ్రాయించిందీ' అంటూ చెల్లెలింటికి తల్లిని చంద్రం పంపించెయ్యడం, తల్లి చాలా కాలం తర్వాత వచ్చిందని ఆదరంగా చూసే ఆ కూతురు దగ్గరున్న ఆవిడకు భర్త ఎలాగున్నారో, అసలే 'బ్లడ్ ప్రెషరూ' అని గుర్తుకువచ్చి చంద్రం యిల్లు చేరేవరకు మార్చి నెలాఖరవడం

జరిగేది:

ఏప్రిల్ మొదట్లోనే 'నాన్నగారూ! ఈ దరిద్రపు 'క్వార్టర్సు'ను పెంకు లయినా లేవు. వేధపరేకులు. పొడుయెండలు కాల్చుకు తింటున్నాయి. ఈ అగ్నికి మీ 'నెత్తురుపోటు' యెక్కువవుతుంది. హైదరాబాదులో వాతావరణం చల్లగా మీకు సరిపోతుంది. అక్కయ్య దగ్గరకు వెళ్లిరండి. దానికీ పుట్టింటివాళ్లం నివ్వరం ఒక్కసారన్నా సంవత్సరంలో కనపడక పోతే చిన్నబుచ్చుకుంటుంది' అంటూ ఆయన యిష్టాయిష్టాలతో పని లేకుండావే హైదరాబాదు రైలెక్కించి— పెద్ద బావగారికి అప్పుడే టెలిగ్రాం పారేయ్యడం అలవాటు చేసికొన్నాడు. 'ఇప్పుడు ట్రైను దగ్గరకువచ్చి 'రిసీవ్' చేసుకోడానికి తీరికలేదు. ఈ నెలాఖరు దాకా 'టూర్' వెళ్లక తప్పదూ. అదీ యిదీ' అంటూ సరిగ్గా 'జూన్' నెలాఖరుకు ఆయన్ను యిల్లు చేర్చుకోవడం—వెంట అన్నయ్య 'వాటా' వచ్చిందంటూ యిద్దర్నీ సూర్యనారాయణ దగ్గరకు టెలిగ్రాంతో సహా పంపకం చేసేవాడు.

ఈ వరస రెండేళ్లు భరించిన సూర్యనారాయణకి తన అయిదడుగుల నాలుగంగుళాల శరీరంలో ఎక్కడో, ఏమిటో, బాధగా 'కలుక్కు' మంటం నానాటికీ అధికం కాజొచ్చింది. చివరకు తనూ యికనుపేక్షించి లాభంలేదని, 'ఈ సంవత్సరం గోదావరికి వరదలు తప్పక వచ్చేట్టుగా వున్నాయనీ—ముంపు వూళ్లోకి వస్తుందనీ, ఈ యేడు వానలిక్కడ యెడతెరపి లేకుండా పడుతున్నాయనీ, ఈ ముసుర్లో అమ్మ తిరగడం అంత మంచిదికాదనీ—' మూడురోజులకు నాలుగు కార్డుల చొప్పున వ్రాస్తూ, ఆగస్టు నెలాఖరు సెప్టెంబరు మొదలునాకా నెట్టుకవచ్చి, శరీరంలో కలిగిన యిదివరకటి బాధ కొంతలో కొంత వుపశమనం పొందినట్లు 'ఫీ' లయ్యేవాడు.

వరదలొచ్చినప్పుడు పొలాన్ని కాపాడుకొంటూ తగ్గగనే బలంపెట్టి కొత్తరకం పంటలు పండించడం, వేసవికాలం కూడా 'ఎలక్ట్రిసిటీ పంపుసెట్ల'తో రెండవపంట తయారుచేయడం — యిలా వరుసగా అన్నదమ్ములిద్దరూ భారతదేశపు ఆహార సమస్య తీర్చడంకోసం అధికోత్పత్తులు సాధిస్తూ పెరిగిపోతున్న


## పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.




ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్లలూ—ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' తీసుకుంటాను, అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. 'మైక్రోఫైన్డ్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ల 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువులను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి. అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' మామూలు బిళ్లలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి—మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను—నొప్పి · తలనొప్పి · ఫ్లూ · ఒళ్లు నొప్పులు · జలుబు · కీళ్లనొప్పులు · గొంతునొప్పి · పంటినొప్పులకి వాడండి.

**మోతాదు:** పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే మళ్లీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహాననుసరించి వేసికొనవలెను.




**నెమ్మదిగా నివారించును**
బిళ్లలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలాసేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ పడాల్సి వస్తుంది.




**శీఘ్రముగా నివారించును**
బిళ్లలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. బాధామూలమును త్వరగా చేరుకుంటాయి. కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.



## నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది.

నికోలస్ Ⓝ తయారు

A.G.49 (9) TL

భాళ్ళిమాప వుప్పొంగి పొయ్యేవారు. కానీ
ఈ పంటలిస్తున్న పొలం తమ కెక్కడి
ని ఆలోచించేసరికా, తమకి భూముల్ని
మ పుట్టుకనూ ప్రసాదించిన తల్లి


ఆల్బో-సాంగ్




అల్బొ-సాంగ్ సేవించి మీ ఆరోగ్యమును వృద్ధిపరచుకోండి, యువకులకు, వృద్ధులకు, సర్వకాలములందును సవ్యమైన టానిక్.

జె. అండ్ జె. డిషేన్
హైదరాబాద్, ఇండియా.


# అస్తిపంపకాలు

దండ్రీ ఆరోగ్యం నానాటికి క్షీణించడం గమనించే వోపికా, యిద్దర్లో ఎవరికీ లేకుండా పోయాయి.

ఈ విధంగా తండ్రి యిచ్చిన ఆస్తిని రెట్టింపు చేసుకునేనాటికి ఆరేళ్ళు గ్రుడన కాకపోయినా కొంచెం నెమ్మదిగా నయినా తిరిగాయి.

ఇంతలో పదిరోజుల క్రితం చంద్రం దగ్గరనుంచి తల్లిని ముందు పంపుతున్నట్లు తర్వాత — అంటే జూలై యింకా రాలేదులే - అనేట్లుగా — తండ్రిని పంపుతానని తమ్ముడు వ్రాసిన వుత్తరానికి — తిరుగు సూర్యనారాయణ వుత్తరం వ్రాశాడు.

అయినా చంద్రంగాడు ఓటిగ్రాం యిచ్చాడూ అంటే — తను 'త్వరలో వస్తా' ననీ వ్రాసినదానికి ఈ పథకం వేశాడేమో! అయితే తను వెళ్ళడం అప్పుడు వాడి ముందు వెర్రివాడవడం కాదూ? అయినా ఒకసారి వెళ్ళి చూసి — ఏదో నెపంతో తిరిగొస్తే సరిపోతుంది.

ఇలా ఆలోచిస్తూ సూర్యనారాయణ యిల్లు చేరాడు.

'కమలా! త్వరగా బట్టలు సర్దెయ్. రాజమండ్రి వెళ్తొస్తాను. 9 గంటల ఎక్స్‌ప్రెస్‌కు వెడతాను తొమ్మిది గంటల ట్రైనుకు వెళితే నిద్ర వుండని మాట నిజమే అనుకో! అయినా ఒంటి గంట రెండింటికి యిల్లు చేరితే తిరిగి పొయం త్రానికి రావచ్చును' ఆలోచించుకుంటూ అన్నాడు సూర్యనారాయణ.

మెల్లిగా భోంచేసి, కాసేపు 'రెస్టు' తీసుకుని స్టేషనుకు బయలుదేరేసరికి వర్షం మొదలయింది. 'ఛీ! వెధవ వర్షం! వేళా పాళా లేదు' అని లోపలకు వచ్చి కూర్చొని తిరిగి బయలుదేరే వేళకు రైలు కూత వినిపించింది. 'ఇక లాభం లేదు. ఇది అందదు. పదకొండు గంటల రైలుకే' ననుకుంటూ 'ఒక గంటాగి లేపేయ్' అని భార్యకు చెప్పి నిద్ర కుపక్రమించాడు సూర్యనారాయణ.

పదకొండు గంటల కనుకొన్నది సరిగా ఒంటి గంటకు 'ప్లాట్ ఫాం' చేరింది. సూర్యనారాయణ బెర్తు మీద పడుకొని నిద్రకోసం ప్రయత్నించసాగేడు. అది రాక పోగా వెధవ ఆలోచనలు జోరిగల్లాగా, ఎంత వెళ్ళగొట్టినా వెళ్ళకుండా ముసర సాగేయి.

ఒకవేళ అమ్మకు నిజంగానే 'సీరియస్'గా వుందా? ఛ! మొన్న మార్చిలో వెళ్ళి చూసినప్పుడు బాగనే వుంది! ఇంతలోకే యేమొచ్చి పడిందిట ఆమెకు?

ఒక ప్రక్కకు ఒత్తిగిలి పడుకుందామని ప్రక్కకు తిరగబోయిన సూర్యనారాయణకు ఒక్కసారిగా గుండె ఆగినట్లయింది.

కుడికాలు మడతపడింది. పాదం అడుగు నుండి మోకాలువరకు నరాలన్నీ బిగుసుకుపోయాయి. ఒక్కసారిగా! అమ్మో! తాను ఒంటరిగా ప్రయాణం చేస్తున్నాడు. ఛ! ఎన్నిసార్లు అనుకున్నాడు యిలా ఒక్కడూ రాకూడదు అని! కాని తప్పటం లేదు. యీ నరాలిలాగే బిగుసుకుపోయి ఛస్తే! దిక్కులేని చావవుతుంది. తనకూ నలభై ఐదేళ్ళు పైబడుతున్నాయి. అందునా షుగర్ తిండి. చెట్టంత కొడుకుని కని దిక్కుమాలిన చావా తనకు?

సూర్యనారాయణ కాలు మెల్లిగా ముడుచుకున్నాడు. మళ్ళీ జోరిగల్లా ఆలోచనలు...

మొన్న మార్చిలో వెళినప్పుడు చంద్రంగాడు, అమ్మకు అప్పుడప్పుడు గుండె నొప్పి వస్తూంది, మందులు వాడాలి, ఒక పాతికుంటే యివ్వమని అడిగాడు. వస్నాని! నా కళ్ళలోనే దుమ్ము కొడదామని చూశాడు. అరె! కంటెనురుగుండా హాయిగా తిని తిరుగుతుంటె ఆమెకి జబ్బేమిటి? తనా పిచ్చివాడు? 'ముందు మందులు తప్పనిసరిగా వాడు. తర్వాత యింటికి వెళ్ళగనే పంపుతాను' అని తప్పుకున్నాడు. మాట్లాడితే చాలు ఆమెకు నా పై ప్రేమ! ప్రేమ! యిదొకటే అంతా అనేది! అపును ఎప్పుడో చిన్నతనంలో పెద్దవాడని చెప్పి గారాబంగా చూసిన మాట నిజమే! అయితే!...

బండి నెమ్మదిగా రాజమండ్రి చేరే సరికి ఎనిమిది గంటలయింది. రిక్షా చేసుకుని యిల్లు చేరేసరికి జనమంతా గుమిగూడి వున్నారు. జనాన్ని తోసుకుని లోపలకు వెళ్ళి చూశాడు. తల్లి కట్టె పై

బిడ తండ్రి యేడుస్తున్నాడు.- తనకూ ఆగకుండా ఏడుపు వచ్చింది. కాసేపు ఏడ్చి, తర్వాత తెలుసుకున్నాడు. బచ్చి లంగా ఉదయం ఏడు గంటలకు కన్ను మూసిందట. ఆరు గంటలవరకూ కాస్త కొస్త మాట్లాడుతూ అప్పుడే నోరు మెదపలేకపోయిందట. పెద్దాడు రాలేదా? అన్నట్లు చూసిందట.

ఛీ! తొమ్మిదిగంటల బండి అంది వుంటే తనతో మాట్లాడ కలిగేది!

ఆఁ! ఏం మాట్లాడేది! తమ్ముణ్ణి సరిగా చూడమనేది అక్కడికి తనేదో వాణ్ణి అన్యాయం చేసినట్లు.

దహన సంస్కారాదులు పూర్తయాయి. కర్మరోజుకు రాజమండ్రికి రావలసిందిగా భార్యకు వుత్తరం వ్రాశాడు సూర్యనారాయణ.

'ఏరా అబ్బయ్యా! రేపే కర్మకదా! మరి ప్రస్తుతం ధాన్యం అమ్మిన డబ్బు చేతికి రాలేదు. నీ ఆఫీసులో ఎవరన్నా అప్పిస్తారేమో ఒకసారి వెళ్ళిరారాదూ!' భోంచేసి తమలపాకులు నములుతూ కొడుక్కి చుక్కలు చూపించి ఆడిస్తున్న తన భార్యతో — తల్లి జీవిత విశేషాలను వర్ణించి చెబుతున్న అన్నను చేరి మెల్లిగా అన్నాడు చంద్రం.

'నిజం చంద్రం! నీవు నమ్మక పోవచ్చుగాని! నే వచ్చేప్పుడూ ఆఫీసులో వాళ్ళనడిగే వచ్చాను. ఎందుకయినా మంచిదని చార్జీలు కాకుండా యింకో వందరూపాయలు తీసుకొని రమ్మని మీ వదినకు వ్రాశాను. ఆవిడ యెలాగో తిప్పలుపడి వచ్చింది... కమలా! నువ్ తెచ్చిన వందా వీడికివ్వు. చూడు చంద్రం! నీకూ డబ్బు చేతికి రాలేదంటున్నావ్. నా పరిస్థితి తెలియజేశాను. చేతిలో డబ్బు లేందే మనం మాత్రం యేగలిగిందేముంది? ఎలాగో యింకో వంద చూసి...'

ఈ రెండు వందలకు మించవన్న అని కాపన చేసినట్టూ, నీ వాటా మర్చిపోకురోయ్ అనే భావం స్ఫురించేట్టు మాటను సగంలోనే ఆపేడు సూర్యనారాయణమూర్తి.

'ఈ సూర్యంగాడికి చిన్నతనంలో అమ్మవారు పోస్తే రాత్రనకా పగలనకా, తిండీ తిప్పలు లేకుండా మంచం దగ్గర


పాపకి పళ్ళువస్తున్నాయా? అజీర్ణమా? ఆరోగ్యం బాగాలేదా?

అమృతాంజన్ గ్రైప్‌మిక్స్‌చర్




మంచి గుణం ఇస్తుంది. జీర్ణశక్తిని పెంపొందించి బాగా ఆకలి వేసేట్లు చేస్తుంది. పాప ఆరోగ్యంగా ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్



FDSA1454TE



ఓం! తత్! సత్!



సుఖ జీవిత సేవ

"సిద్ధవైద్యమహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమురు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, మర్ నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి నత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్ళ ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదములందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు పొట్టవడుట చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాల ఖర్చు రు. 3.00

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 6/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధడాక్టర్

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

కూర్చొని, కళ్ళలో ఒత్తులేసుకు కాచుకూర్చుంది. వాడికి రోగం తగ్గగానే వెంటనేవచ్చి తల నీలాలిస్తానని వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్న విషయం. వారంరోజుల తర్వాత తనమెళ్లో పెళ్లినాటి గొలుసమ్మి తిరుపతి ఏడుకొండల వాడి దగ్గరకు బయలుదేరే ముందు మాత్రమే నాతో చెప్పింది—

చిన్నాడికి 'చదువుకోరా నాయనా' అని కాలేజీ ఫీజులుకట్టి పుస్తకాలు కొనిచ్చి, నానా బాధలుపడ్డా—వాడు చదూ సందెలు లేకుండా పోకిరీ తిరుగుళ్లు తిరిగి రెండు సంవత్సరాలు ఒకే తరగతిలో కూచుంటే—తల్లిచాటుని చేరి గోలచేయబట్టి గాదూ వాడ్ని తను మళ్లీ చదివించింది? లేకపోతే ఈనాడు—ఇలా పెద్ద ఆఫీసరయ్యే వాడా? శుభ్రంగా గొడ్లు కాచుకోరా అని పంపి వుండేవాడు.

వీళ్లకంటే ఆడపిల్లలిద్దరూ రెండు రత్నాలు. దేవ్వాళించి వాళ్ల యిళ్లకు

# అస్తిపంపకాలు

వెళితే దేవుళ్ళని చూసుకొన్నట్టు ఆప్యాయంగా చూసుకొన్నారు? అల్లుళ్లతో వహా? వాళ్ళకేమిచ్చాను. వీళ్ళు మానెత్తికి పెద్ద బండ నెత్తుతారని, తల కొరివి పెడతారని అంతా కట్టబెట్టాను. వెధవలు! నాయిద్దరు తల్లుల పెళ్ళిళ్లకు కలిపి చేసిన పదివేల రూపాయల ఖర్చుకు ఏడ్చి చచ్చారు. వాళ్లసుపుత్రులు పెరగరా? తను చూడడా? అహఁ చూడడు.

తమ ఉజ్జ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి సుందరభవన నిర్మాణానికి కృషి చేసిన కన్నతల్లిని—పోషించడానికి 'పంపకాలు' మందులు వాడడానికి పంపకాలు, పెట్టెలో డజను చీరెలుండీ కొత్త 'వెరైటీ' అంటూ పదమూడవదిగా టెర్లిన్, నైలక్సులను చూపుతే పెళ్లాలకు కాదనలేని డబ్బు, తల్లికి ఆవిడ ధరించే నలభై నెంబరు నేతచీరకు 'పంపకాలు', చివరకు ఆ కొడుకుల్నే తల్చుకుంటూ చచ్చిపోతే కర్మపెట్టడానికికూడా 'పంపకాలు'

భగవాన్! ఏమిటి తండ్రీ నీ పరీక్షలు. నేనెప్పుడో చేసుకున్న పాపం యిలా నా కడుపునే పుట్టేట్టు చేశావా?

ఒరేయ్ సూరిగా! చంద్రం—మీరేమీ ఖర్చు పెట్టక్కర్లేదురా, అది మీ అమ్మ గాదురా! నా భార్యరా—అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్యరా, నా యిష్టంరా — నా చేత్తో ఒక్క పిడికెడు అన్నం ముద్ద చేసి పెడతారా—అదే ఆవిడకు చాలు. మీ పాపిష్టి సుఖాలతో ఆవిడకు కర్మచేసినా అది దయ్యమై నన్ను పీడిస్తుంది. నా భార్య ఆత్మకు శాంతి దక్కనివ్వండి. మమ్మల్నేం మీరు పోషించనవసరం లేదు.'

—అని బరువెక్కిన గుండెతో తనలో తాను గొణుక్కుంటూ అర్ధరాత్రికి రాత్రే—కర్రతో దారి చూసుకొంటూ, ఆయన దృష్టిలో మాత్రం 'నరకం'గా భావింపబడుతూన్న ఆ యిద్దరు తనయుల స్వర్గాన్ని వదలి వెళ్ళిన ఆ తొమ్మిది పదుల వృద్ధమూర్తిని గూర్చి — తెల్లవారిన తర్వాత అంటే వారి కాలమానం ప్రకారం—'ఫాన్‌స్విచ్' 'ఆఫ్' చేస్తూ, 'బెడ్‌కాఫీ'లకు 'కాల్‌గాస్' పొయ్యిలను అంటు పెడుతూన్న సమయంలో—'ముసలాయన ఏ గదిలో వున్నాడు?' అని అన్ని గదులూ వెదకి ఎక్కడా కనుపించక చివరకు వచ్చి తమను నిద్ర నుండి లేపిన భార్యామణుల ద్వారా విషయం తెల్సుకొన్న సుపుత్రులు—తన తండ్రి అనుభవించిన మానసిక క్షోభను గుర్తించగలరా? ఏమని భావించగలరు?

కాకపోతే వేరొక యాభయిరూపాయ చేసుకుని తల్లి అస్థులతోపాటుగా ఆయనను గూర్చి పేపర్లలో 'కనుపించుటలేదు' కాలంలో అచ్చువేయించగలరేమో. కాని— తండ్రి తమపై విరక్తి భావంతోనే బయటకు వెళ్లిన సంగతి ఎప్పటికి గుర్తించగలరు? గుర్తించి ఏమి చేయగలరు? ●

దగ్గా?
పెప్స్
దగ్గు, గొంతుకనొప్పికి
అద్భుతంగ పనిచేయు నివారిణి
ఒక పెప్స్ బిళ్ళను నోటిలో కరగనీయండి. అప్పుడు క్షేమమైన, ఉపశమనకారులైన ఓషధుల సారములు వెంటనే పనిచేయనారంభిస్తాయి. ఈ సారములు మీ శ్వాసతో కలిసిపోయి, మీ గొంతుకను, ఊపిరి తిత్తులను ఉపశమనపరుస్తాయి. మీకు దగ్గు వచ్చినప్పుడు, గొంతుక నొప్పి పెట్టినప్పుడు, జలుబు చేసినప్పుడు అవి ఎంతో సమర్థంగ పనిచేస్తాయి; సుఖకరంగా ఉంటాయి.


పెప్స్ 50 ఏళ్ళకు పైగా నమ్మబడిన దగ్గు నివారిణి